# నేస్తం దూరమైపోకు!

అదే పీడకల
ఇద్దరిలో ఒకరు
గుండెలవిసేలా
ఏడుస్తున్నట్లు!

**డా॥ గంటి శ్రీరామచంద్ర మూర్తి కథ**

నల్లటి పరదా కప్పుకున్న ఆకాశం పిల్లగాలితో కబురంపింది — ఈ క్షణమో మరువిముషమో వర్షిస్తానని పులకించిన ధరణి భూగంధాన్ని వాయువు ద్వారా పంపిణీ చేసింది. మంచంమీద బోర్లా పడుకుని కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు డాక్టర్ సంజయ్. గాలి స్పర్శకి పులకించి కొబ్బరిచెట్లు నర్తిస్తుంటే దూరంగా అలవోకగా వినిపిస్తున్న గాలిబ్ గీతం మనస్సునదో విధమైన విషాదంలో ముంచెత్తుతుంటే అతనలా తన్మయంగా వుండిపోయేడు. ఈమధ్యనే చిల్డ్రన్స్ స్పెషలిస్టు అయి ఖాళీగా వుండడం ఇష్టంలేక ఆసుపత్రిలో స్వచ్ఛందంగా పనిచేస్తున్నాడు ఇరాన్‌నుండి వైద్యుడిగా నియామకం జరిగిందన్న వుత్తరానికి అంగీకారం తెలిపాడు. మరుసటివారమే అతని ప్రయాణం.

ఎవరో కూర్చున్నట్లు సంకేతంగా పరుపు కొద్దిగా కిందికి అయి మంచం కిర్రుమంది. అతను తల వెనక్కి తిప్పేలోగా లేత అరిటాకులాంటి మృదువైన అరచేయి అతని నయనాలకి తెరకట్టింది. అరచేతినుండి నాసికకి లీలగా తగులుతున్న సన్నజాజి పరిమళం. అతని ప్రమేయం లేకుండానే, స్పర్శసోకిన మరుక్షణమే హెచ్చిన గుండెవేగం, వచ్చిన వ్యక్తి వునికిని తెలిపాయి. కాసేపు ప్రియురాలిని వుడికించాలనిపించిందతనికి. అందుకే ఆమె అరచేతిని అలాగే పొదివి పట్టుకుని కుడిచేత్తో ఆమె మోచేతి మీదుగా భుజంవరకు వెళ్ళి కిందకు జరపబోతుంటే ముసిముసి నవ్వులు నవ్వుతూ వెనక్కి జరిగిపోయింది జయశీల. ఐనా చేయి తీయలేదు.



"చేయి తియ్యి చిన్నీ" చిరునవ్వుతో అన్నాడు సంజయ్.

అతనూహించినట్లుగానే ఆ పేరు వినగానే చప్పున చేయి తీసేసి విసురుగా వెనక్కి తిరిగింది జయశీల. చిన్ని అదే ఆసుపత్రిలో నర్స్‌గా పనిచేస్తూంది. సంజయ్ అంటే ఆ అమ్మాయికి పంచప్రాణాలు. చిన్నిని చూసినా, ఆమె పేరు విన్నా ఈర్ష్యతో భగ్గుమం

టుంది జయశీల. వుడికిపోతున్న జయని చూస్తే సరదాగా వుంది సంజయ్ కి.

“ఏం చేయనోయ్? నువ్వేమో మడికట్టుకుని ముట్టుకోనివ్వకపోతివాయే... అందుకే టైంపాస్ కోసం ఆ అమ్మా...”

“చాల్లే... వేళాకోళానికైనా అలాంటి సంభాషణ ఇష్టం లేనట్లు స్పష్టం చేసింది జయశీల.

“ఇరావ్ వస్తానంటోంది తీసుకెళ్ళిపోనా?” కొంటెగా చూశాడు.

వున్నట్లుండి ఆమె వదనం మ్లానమైంది వెలుగుతున్న బాలభానుడి మోము మబ్బుతెర పడి నల్లబడిపోయినట్లు ఆమె మొహంలో చిరునవ్వు మాయమై... చీకటైపోయింది.

“అరె... అదేమిటి జయా... వేళాకోళానికి అంటే అంత సీరియస్ ఐపోయేవు... నీకు తెలీదా నాకలాంటి వుద్దేశంలేదని”

అతని మాటలు ఆమె చెవులని లీలగా తాకుతున్నాయి.

ఏం చెబుతుంది?

మన స్సు అతను వెళ్ళకుండా వుంటే బాగుండునని కోరుకుంటూంది. వివేకం అది తప్పని హెచ్చరిస్తూంది. పెదవి కదిపితే మనస్సులోని వేదన కరిగి కన్నీరై ప్రవహిస్తుందేమోనని భయం. సిక్స్ సెన్స్ చెబుతూంది ఏదో అవుతుందని అతనికి చెబితే నవ్వుతూ తీసిపడేస్తాడు.

రోజూ వచ్చే పీడకలలు... బాంబు పేలి అతను మరణించినట్లు... అతను వెడుతున్న విమానం కూలిపోయినట్లు అన్నిటికీ హేతువు వుండదు... మనోస్థితికి, పరిస్థితికి హేతువేం వుంటుంది కనుక? బాధ కలిగి [illegible] బుగ్గలమీదికి జారేందుకు సిద్ధంగా వుంది... దాన్ని అలాగే రెప్పల అంచునే అదిమిపెట్టింది.

“ఏయ్..!” మృధువుగా పిలిచేడు. ఆమె మౌనంగా వుండిపోయింది. అతను నచ్చచెబుతున్నట్లుగా అన్నాడు. “నాకూ మిమ్మల్ని అందర్నీ వదలి వెళ్ళాలని లేదు. కాని మా ఇంటి పరిస్థితులు నీకు తెలియనివికాదు. ప్రాక్టీస్ పెట్టి వెంటనే డబ్బుసంపాదించడం అంత తేలికకాదు. ఇక్కడి ఉద్యోగంతో అప్పులు తీర్చడం సంగతి దేవుడెరుగు... మనుగడే కష్టం అవుతుంది”

అతను చెప్పేవదాంట్లో నిజం లేకపోలేదు

అందుకే అది చేదుగా అనిపిస్తూంది. రెండేళ్ళు కష్టపడితే అతను తన తండ్రి అప్పులు తీర్చేసి చెల్లెలి పెళ్ళి చేసేయవచ్చు.

తలెత్తి ముఖాన చిరునవ్వు పులుముకుంది.

“వుత్తరాలు మాత్రం రాస్తుండాలి సుమా!”

ఆమె అతనికి రెండేళ్ళు జూనియర్. లైబ్రరీలో పరిచయం పెరిగి ప్రణయంగా మారి పెద్దల అంగీకారంతో నిశ్చితార్థం వరకూ వచ్చింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ పరీక్ష అయ్యేవరకు పెళ్ళి చేసుకునేది లేదని జయశీల స్పష్టం చేయడంతో పెళ్ళి వాయిదా పడింది.

‘వస్తాను’ ఐదు నిమిషాల తరువాత ఆమె వెళ్ళిపోయింది.

* * *

గుండెల్లో బాధని మౌనంగా దాచుకుని నిశ్శబ్దంగా కన్నీరు కారుస్తున్న మూగప్రేమి

కుడిలా వుంది ఆకాశం. మోము చూపించడం ఇష్టం లేనట్లు మెరవడం మానేసి, తన వునికి సైతం తెలపకూడదన్నట్లు వురవడం కూడా ఆపేసింది.

ఎయిర్‌పోర్ట్ కోలాహలంగా వుంది. సంజయ్‌కి ఏదో తెలీని వెలితిగా వుంది. గుండెనిండా కరడుగట్టినట్లున్న దుఃఖం గొంతుని పూడ్చేస్తూ కంఠాన్ని పెగలనివ్వటం లేదు. తల్లిదండ్రులవద్ద, అన్నగార్లవద్ద సెలవు తీసుకుని జయశీల దగ్గరకు వచ్చాడు.

''జయా''

అంతకుమించి మాట్లాడలేకపోయాడు. జయ స్థితికూడా అంతే... తలెత్తి అతనివేపు చూస్తుండిపోయింది... మూగగా, ఆర్తిగా.

రాత్రంతా నిద్ర లేదామెకి. అదే పీడకల పునరావృతం అయింది. ఇద్దరిలో ఒకరు గుండెలవిసేలా ఏడుస్తున్నట్లు.

కలలు నిజమవుతాయా? భవిష్యత్తు తెలుపుతాయా?

''ప్లీజ్... వెళ్ళకు'' అస్పష్టంగా అందామె. భయంతో, బాధతో అతని ఛాతీకేసి తలబాదుకుంటూంది.

సమాధానంగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని పెదవులతో మృదువుగా ప్రేమ ముద్ర వేశాడు. క్షణం తటపటాయించి అన్నాడు ''జయా ఒక్కటి అడగనా?''

''ఏమిటి?'' కళ్ళు ప్రశ్నార్థకాలైనాయి. మైక్‌లోంచి ప్రయాణీకులు బేగేజ్ చెక్‌కోసం పిలవడం ప్రారంభమైంది. అతను వంగి సూట్‌కేస్ అందుకున్నాడు. ''నాకు నీలం రంగంటే ప్రాణం అన్న సంగతి నీకు తెలుసుకదా... నేను ఇరాన్‌నుండి రాగానే మీ ఇంటి ముందా దీపకాంతి స్వాగతం పలకాలి.

''ఇదేం కోరిక?'' సమాధానంగా చిరునవ్వు నవ్వింది.

''మరచిపోకు'' ఆమె తేరుకునేలోగా సంజయ్ ఎయిర్‌బాగ్ భుజానికి తగిలించుకుని క్యూవేపు సాగిపోయాడు. అరగంట తరువాత... వర్షంలో తడుస్తూ విజిటర్స్



గ్యాలరీలో నిలబడి వున్న జయ భుజాన్ని మృధువుగా తట్టేడు శేఖర్.

"వచ్చేయ్ అక్కా... నిన్ను జాగ్రత్తగా చూసుకోమని మరీమరీ చెప్పారు బావగారు.

* * *

రాస్‌హర్‌మోజ్ అనే ప్రాంతంలో వచ్చింది సంజయ్‌కి పోస్టింగ్. మొదట్లో హోమ్‌సిక్‌నెస్‌తో నిండి వుండేవి అతని.

జయశీల ప్రోత్సహిస్తూ అప్పుడప్పుడు మందలిస్తూ వుత్తరాలద్వారా ధైర్యం చెప్పేది. నాలుగు నెలలు గడచిపోయేయి. జయశీల ఇంటికి ఫోన్ కనెక్షన్ వచ్చింది.

ఔట్‌పేషెంట్‌లో రోగులని చూడడం పూర్తిచేసి వార్డ్‌లోకి అడుగుపెట్టిన డాక్టర్ సంజయ్‌కి ఇండియానుంచి ఫోన్‌కాల్ వచ్చిం దని చెప్పాడు అటెండర్.

"హలో"

జయ స్వరం వినగానే రిసీవర్‌మీద వేళ్ళు అప్రయత్నంగా బిగుసుకున్నాయి. గుండె చప్పుడుతప్ప చెవులకి మరేమీ వినపడ లేదు అతనికి. క్షణంసేపు. వేసవి సాయంత్రం సితారమీద మావకోస రాగం విన్నట్లుంది ఆమె స్వరం వింటుంటే... జ్ఞాపకాల ప్రవాహంలో కొట్టుకుపోతున్న అతనికి ఆ క్షణంలో ఆమె తాలూకు పరిమళంకూడా నాసికా పుటాలకు తాకినట్లు యుంది.

"హలో"

తృళ్ళిపడి "సంజయ్ హియర్" అన్నాడు.

"బావా నేను జయని" ... ఫక్కున నవ్వు... చందనం పూసుకున్న తనువుని పిల్లగాలి ఆప్యాయంగా పలకరించినట్లు... ఒళ్ళంతా హాయి...

"చెప్పవోయ్ మరదలా" కొంటెగా అన్నాడు.

"నీకో గుడ్‌న్యూస్. నేను సర్వీస్ కమిషన్ పరీక్ష పాస్ అయ్యాను. గోపాలపురంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పోస్టింగ్ వచ్చింది"

అతను నిశ్శబ్దంగా వుండిపోయేడు. ఆమె పల్లెటూళ్ళో ఒంటరిగా వుండి ఉద్యోగం చేయడం అతనికిష్టంలేదు. అలాగని అభ్యంతరం చెబితే ఆమె మరోలా అర్థం చేసుకుంటే కష్టం.

"కంగ్రాట్స్" మనస్సులోని ఘర్షణని బయటపెట్టలేదతను.

"థేంక్స్" సంతోషంగా ఫోన్ పెట్టేసింది జయ. ఆ తరువాత పదిరోజులకోసారి ఫోన్‌చేయడం అలవాటైపోయిందామెకు.

* * *

హైదరాబాద్‌కి అరవై కిలోమీటర్ల దూరంలో వుంది గోపాలపురం. రెండు బస్సులు మారి... బస్ దిగిన తరువాత దాదాపు కిలోమీటరున్నర నడవాలి... జమ్మలమడుగు వరకు బస్‌లో వెళ్ళి మరో బస్‌లో వెనక్కి రావాలి. సమయం వృధాచేయడం ఇష్టం లేని జయశీల చౌరస్తాదగ్గర దిగిపోయి బస్ కోసం ఎదురుచూస్తుంది. రిక్వెస్ట్ స్టాప్ ఉన్నప్పటికీ అక్కడ బస్ ఆగదనమే. ఖాళీగా వున్నా ఆగకుండా వెళ్ళిపోయే బస్‌లని చూసి నిస్పృహతో నిట్టూర్చడంతప్ప ఏమీ చేయలేక

పోయేది జయశీల. డిపో మేనేజర్‌ని రిక్వెస్ట్ చేసినా, అప్లికేషన్ రాసిచ్చినా ప్రయోజనం శూన్యమే అయింది. పగలు ఆరు గంటలకి బయల్దేరితే మళ్ళీ ఇల్లు చేరుకునేసరికి రాత్రి తొమ్మిదయ్యేది. గోపాలపురంలో ఆమె ఒక్కర్తి వుండటం ఎవరికీ ఇష్టంలేదు. ఉద్యోగం చేస్తే పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో రిజర్వేషన్ కల్పిస్తారు కాబట్టి అర్ధాంతరంగా మానదల్చుకోలేదు జయ.

ఆరోజు...

సాయంత్రం నాలుగైంది. ఎండదెబ్బకి కమిలిపోయి బీటలువారినట్లున్న నేలకి గొడుగు పడుతున్నట్టుగా ఆకాశంలో ఒక్కొటిగా మేఘాలు చేరుకుంటున్నాయి. పడబోయే వర్షపు చుక్కకోసం భూమి నాలుకచాపి ఆబగా ఎదురుచూస్తోంది. అసహనంగా వాచీ వేపు చూసుకుంది జయశీల. ఆరోజు సంజయ్ ఫోన్‌కాల్ వచ్చే రోజు. సెలవుపెట్టిందికానీ ఫామిలీ ప్లానింగ్ కేంప్ వుండడంవల్ల సెలవు మంజూరు అవలేదు. పది నిమిషాల తరువాత దూరంగా చుక్కలా కనబడుతూ పెద్దదిగా అవుతూ దగ్గరికి వస్తున్న బస్‌ని చూసి తృప్తిగా నిట్టూర్చి రహదారిమీదకి వచ్చి ఆపమన్నట్లు సంజ్ఞ చేసింది. తటపటాయిస్తున్నట్లుగా బస్ వేగం తగ్గింది.

* * *

సంజయ్‌కి ఉద్విగ్నంగా వుంది. అనుకోకుండా సెలవ్ మంజూరు అయిందతనికి జయనీ సర్‌ప్రయిజ్ చేయాలనిపించి ఆమెకి చెప్పలేదు. ఇంటికి మాత్రం ఫోన్‌చేశాడు. మరుసటివారం వస్తున్నట్లు. ట్రెఫోన్‌లో మూడు గంటలు ఆలస్యంగా బయల్దేరిన విమానం బొంబే రాత్రి ఏడు గంటలకు చేరుకుంది. హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయటపడేటప్పటికి రాత్రి పది దాటిపోయింది.

టాక్సీ ఎక్కి 'దోమలగూడ' అన్నాడు. గమ్యం దగ్గరవుతుంటే మనస్సులో ఏదో తెలీని ఆరాటం, ఉద్వేగం, ఆరు నెలల వియోగం కొద్ది కష్టంతో భరించేడు. కానీ అరగంటలో చేరే ఇంటిని తల్చుకుంటే ఈ ఎడబాటు భరించలేనిదిగా సహింపరానిదిగా

*



## ఆక్సిజన్

కెమిస్ట్రీ లెక్చరర్ సీరియస్‌గా లెసెన్ని ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాడు.
"ఆక్సిజన్ లేకుండా బ్రతకడం చాలా కష్టం. దీన్ని 1773లో కనుక్కోవడం జరిగింది..."

"అయితే సార్, అంతకు ముందు మనుషులు ఎలా బ్రతికారండీ?" అమాయకంగా ప్రశ్నించాడు ఓ విద్యార్థి.

—వి.ఎల్.గంటి (న్యూఢిల్లీ)

వుంది. దోసిళ్లతో బంగారం కుమ్మరించిన ట్లు టేంక్ బండ్ మీద పరచుకున్న దీపకాంతి. పచ్చగా మెరసిపోతున్న పచ్చికలో కేరింత లు కొడుతున్న పసివాళ్ళు, గుసగుసలాడుతు న్న యువజంటలు ఇవేవీ అతని దృష్టిని ఆపలేదు. చూపు మనుషులనీ, మైదానాన్ని దాటి మనసు పడిన మగువ ముంగిట ఆగిపోయి, తెరచినా, మూసినా కళ్ళముందు ఆమె ముగ్ధ మనోహర రూపమే కనిపిస్తోంది.

హఠాత్తుగా అతనికి తను వెళ్ళబోయేముం దు జయశీలని కోరింది జ్ఞాపకం వచ్చింది. ఇప్పుడు తలచుకుంటే చిన్నతనంగా అనిపిస్తోం ది. వీడియోలో చూసి ఇంప్రెస్ అయ్యా డతను. ఏదో ఇంగ్లీష్ సినిమాలో దృశ్యమది. యుద్ధాన్నుండి తిరిగి వచ్చిన ప్రేమికుడికి స్వాగతం పలుకుతూ ప్రియురాలు పచ్చరిబ్బ న్లు కడుతుంది...

తనేమో నీలంరంగు దీపం వెలిగించమ న్నాడు. టేక్సీ చిన్న కుదుపుతో ఆగింది. 'ఎటువేపు వెళ్ళాలిసార్?' చెప్పబోయి విప్పా రిన నేత్రాలతో అలాగే చూస్తుండిపోయా డు సంజయ్. వీధంతా ఆకాశాన్ని ముక్కలు చేసి తోరణాలుక ట్టినట్లు నీలంరంగు దీపాలు. మణులు వెదజల్లినట్లు రహదారం తా నీలపుకాంతి. ఆరుతూ వెలుగుతున్న దీపాలు అతనికి వేయి గొంతుకలతో స్వాగతం పలుకుతున్నాయి. పరుగులాంటి నడకతో ఆ ఇంటిని చేరుకుని గేటునుండి గుమ్మంవ రకు ఉన్న దూరాన్ని పరుగుతో కొలిచి... అవిరామంగా కాల్ బెల్ మోగించసాగాడు.

''రా బావా'' తలుపులు తెరిచిన శేఖర్ని చూసి చిన్నబోయిన హృదయం అతన్ని దాటుకుని ఇల్లంతా వెదుకుతూంది... ''ఎ క్కడ దాక్కుంది?'' ''ఎందుకని బయటకు రాదు?''

''జయ...'' వాక్యం గొంతులోనే సమా ధి అయిపోయింది. చిత్తరువులా అయి గోడవేపు విభ్రాంతపోయి చూస్తుండిపోయా డు. పురుము తాకిడికి బలైన వృక్షంలా గోడమీద కట్టిన సమాధిలోంచి చిరునవ్వుతో చూస్తోంది జయ. నుదుట అలంకరించిన కుంకుమ చెదిరి అస్తవ్యస్తమైంది. మెడలోని చేమంతులు నలిగి, వాడి రాలడానికి సిద్ధంగా వున్నాయి.

ఆరడుగులకి కొద్దిగా తక్కువ ఎత్తులో వుండే చక్కదనాల చుక్క గోడమీద కేవలం కొన్ని అంగుళాల స్థలంలో ఇమిడిపోయింది.

శేఖర్ చెప్పేది స్పష్టాస్పష్టంగా వినిపిస్తోం ది.

* * *

బస్ స్టాప్ అవగానే ఎక్కేందుకు అడుగు ముందుకువేసి అంతలోనే వెనక్కి జరిగిపో యింది. దుమ్ము రేపుకుంటూ సాగిపోయిం ది. బస్ డ్రైవర్ వెకిలినవ్వు కండక్టర్ వెక్కిరింత మోసుకుంటూ.

పొగచూరు కమ్మినట్లుగా నెమ్మదిగా చీకటి ముసురుకుంటోంది. దూరంగా వస్తు న్న అంబాసిడర్ కార్ను చూసి హృదయం తేలికపడింది. లిఫ్ట్ అడిగేందుకు ధైర్యం కూడబలుక్కుందా అమ్మాయి.

ఆ తర్వాత ఆమె మజిలీ ఆసుపత్రే అయింది. పార్టీనుండి వస్తున్న పెద్దమనుషుల

కి బలైపోయిందా పడతి.

CERVICAL TEAR గర్భసంచీ చిరిగిందని డాక్టర్లు నిర్ధారణచేశారు. అప్పటికే అధిక రక్తస్రావం జరిగి జయశీల డీప్‌షాక్‌లోకి వెళ్ళిపోయింది. గండిపడ్డ కుటుంబ సభ్యుల గుండెలని ఎవరూ పూడ్చలేదు. మరుసటిరోజే ఆమె కన్నుమూసింది.

"నువ్వు వస్తావని ఆసుపత్రిలో వుండగా తెలిసింది తనకి. అందుకే తన చివరి కోర్కెగా తమ్ముకువచ్చిన దుఃఖం వాక్యాన్ని పూర్తిచేయనివ్వలేదు. భరించలేని వేదనతో సంజయ్ మనస్సు మొద్దుబారిపోయింది.

"ఎక్కడికి బావా?" శేఖర్ ప్రశ్నకతను జవాబివ్వలేదు. అసలది వినపడిందో లేదో...

ఎప్పుడో జయ రాసుకున్న కవిత్వం గుర్తుకు వచ్చింది... రెండే వాక్యాలు

ఎన్నడూ నన్ను ఒంటరిని చేయకు

నేస్తం దూరమైపోకు... నేస్తం దూరమైపోకు

టాగూర్ కదూ అన్నది "I WOULD ASK FOR STILL MORE, IF I HAD THE SKY, WITH ALL ITS STARS AND THE WORLD WITH ITS ENDLESS.

RICHES, BUT I WOULD BE CONTENT WITH THE SMALLEST CORNER OF THIS EARTH IF ONLY SHE WERE MINE"

ఆమె లేనప్పుడు ఏదుంటేనేం...

అతనలా ముందుకి సాగిపోతున్నాడు.

గమ్యంలేని మజిలీలో పయనిస్తూనే వున్నాడు.

*



# ఈజిప్టు ఫింక్స్

ప్రపంచ వింతల్లో ఒకటైన ఈజిప్టు ఫింక్స్ పరిరక్షణ కోసం అధికారులు చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. దాదాపు 4,500 సంవత్సరాలనాటి ఈ ఫింక్స్ ప్రకృతి వైపరీత్యాలవల్ల దెబ్బతినకుండా వుండేందుకు సాంకేతిక పరికరాల సాయంతో రక్షణ కల్పించాలని ఫ్రాన్స్‌కు చెందిన పురాతన కట్టడాల పునరుద్ధరణ కమిటీని యునెస్కో నియమించింది.

మీరు ఓ ప్రత్యేక పరికర సాయంతో రాతి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నారు. ఈ పరికరం నుంచే వెలువడే అల్ట్రాసోనిక్ తరంగాలవల్ల ఫింక్స్ ప్రస్తుత పరిస్థితిని కనుగొనవచ్చు.

అమెరికా నిపుణుల బృందమొకటి ఈ ఫింక్స్ తల వెనుక భాగంలో ఓ పరికరాన్ని వచ్చేనెలలో ఏర్పాటు చేయమన్నదిట. మూడులక్షల యాభైవేల డాలర్ల విలువైన ఈ పరికరం ఇరవై నాలుగంటలూ పనిచేస్తూ గాలిలో తేమ, కాలుష్యం, వేడి, ఇంకా గాలివీచే దిశను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ కంప్యూటర్‌ద్వారా వివరాలందిస్తుంది. అయినా కొన్నివేల సంవత్సరాలనాటి ఫింక్స్‌కి కొన్ని లక్షల డాలర్లు ఖర్చుపెట్టడం ఎంతైనా తక్కువేనేమో?

—శారద